


మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline

NAMASTE TELANGANA

మంగళవారం TUESDAY 7.5.2024 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 12+4 Pages: 12+4

సంపుటి (Volume): 13 ‖ సంచిక (Issue): 333 ‖ వెల (Price) రూ.6.50


మంగళవారం, సూర్యోదయం: 5-47, సూర్యాస్తమయం: 6-38. శ్రీ క్రోధి నామ సంవత్సరం ఉత్తరాయణం వసంత రుతువు చైత్ర మాసం కృష్ణ పక్షం తిథి: చతుర్దశి పగలు 11-41 వరకు, తదుపరి అమావాస్య. నక్షత్రం: అశ్విని పగలు 3-32 వరకు. వర్జ్యం: పగలు 11-55 నుంచి పగలు 1-22 వరకు, పునర్ వర్జ్యం రాత్రి 12-21 నుంచి రాత్రి 1-49 వరకు. రాహుకాలం: పగలు 3-23 నుంచి సాయంత్రం 5-00 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 8-20 నుంచి ఉదయం 9-12 వరకు. అమృతకాలం: రాత్రి 11-04 నుంచి రాత్రి 11-49 వరకు.



# కేసీఆర్ గర్జన.. రైతుబంధు జమ

## దెబ్బకు దయ్యం వదిలింది..

- కేసీఆర్ రోడ్డెక్కంగనే ముఖ్యమంత్రికి వణుకుడు మొదలైంది
- అందుకే ఆగమేఘాల మీద రైతుబంధు డబ్బులు వేస్తున్నడు
- ఐదెకరాలు దాటితే ఇయ్యనన్నోడు.. రైతులందరికీ ఇస్తున్నడు
- రైతుబంధు లెక్క పథకాలన్నీ రావాలంటే బీఆర్ఎస్ గెలవాలె
- బతికున్నోళ్లను కాల్చిచంపుడేనా వాళ్లు చెప్పే గుజరాత్ మాడల్?
- మోదీకి నేను లొంగలేదనే నా బిడ్డ కవితను జైల్లో పెట్టిండ్రు
- దేశంలో బీడీ కార్మికులకు పింఛన్ ఇచ్చింది తెలంగాణలోనే
- బీఆర్ఎస్ అభ్యర్థుల్ని గెలిపిస్తే కేంద్రంలో కీలకపాత్ర పోషిస్తాం
- ఈ రాష్ట్రం ఎవరి చేతుల్లో భద్రంగా ఉంటదో ఆలోచించాలె
- నిజామాబాద్ రోడ్‌షోలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పిలుపు › 2

### సర్కారు మెడలు వంచినం

ఇయ్యాల రైతుబంధు ఎందుకు పడింది? కేసీఆర్ పిడికిలి బిగించి, కాలు విరిగినా బస్సెక్కి గర్జన చేసిండు కాబట్టే రైతుబంధు పడింది. కేసీఆర్ దెబ్బకు ముఖ్యమంత్రి వెన్నులో వణుకు మొదలై ఇయ్యాల రైతుబంధు వేస్తున్నడు. ఈ ప్రభుత్వం మెడలు వంచి.. గ్యారెంటీలన్నీ అమలు చేయించాలంటే కచ్చితంగా బీఆర్ఎస్ గెలవాలె.

### కవితను జైల్లోవేస్తే భయపడ్తనా?

మోదీని అన్నివిషయాల్లో నేను వ్యతిరేకించాను కాబట్టే నా బిడ్డ కవితను జైల్లో పెట్టిండ్రు. భయపడను. కాంప్రమైజ్ కాను. పోరాటం చేస్తడే తప్ప కేసీఆర్ ఏనాడూ లొంగిపోలేదు. ఇప్పుడు కూడా లొంగే ప్రసక్తే లేదు. –కేసీఆర్

## నేను హిందువును.. అన్ని మతాల ఆత్మబంధువును

నేను కూడా హిందువునే. కానీ తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి యావత్తు ప్రజల ఆత్మబంధువును. ఏ ఒక్క వర్గానికో కాదు. తెలంగాణలో ఉన్న ప్రజలందరూ బాగుపడాలె. అన్నివర్గాలు మంచిగుండాలె. హిందూ, ముస్లిం భాయ్.. భాయ్ అన్నట్టు ఉండాలె. కలిసి బతకాలె. దానిలోనే గొప్పతనం ఉంటది. బలముంటది. ప్రజలను విడదీసి, చీల్చి మతవిద్వేషాలను రెచ్చగొడితే వచ్చేదేమీ ఉండదు. ఎప్పటికీ బీఆర్ఎస్ పార్టీ సెక్యులర్‌గానే ఉంటుంది. అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయినందుకు బాధేమీ లేదు. తెలంగాణ కోసం, అన్ని వర్గాల ప్రజల కోసం కొట్లాడే ఏకైక పార్టీ బీఆర్ఎస్సే. మరో పార్టీ కొట్లాడబోదు.

- నిజామాబాద్ రోడ్‌షోలో కేసీఆర్

## ప్రాంతీయ శక్తులదే కేంద్రంలో అధికారం

- రెండు కూటములకు పరాభవం తప్పదు
- దేశవ్యాప్తంగా బీజేపీకి 200 సీట్లు రావు
- రెండువిడతల్లోనే 200 గోబెల్స్ ప్రచారమే
- బీఆర్ఎస్‌కు డజనుకుపైగా సీట్లు ఖాయం
- కాంగ్రెస్, బీజేపీ పాలనలో దేశం అధోగతి
- దేశం నుంచి పారిశ్రామికవేత్తలు పరార్
- ఐదునెలలకే కాంగ్రెస్ సర్కార్ వైఫల్యం
- ఢిల్లీ మద్యం కేసు మోదీ సృష్టించిందే
- రేవంత్ భాషపై ఈసీ స్పందించదేం?
- పీటీఐతో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ › 3

## ఐదెకరాలతో ఆగేది.. అందరికీ పడ్డది

- నాడు అడ్డుపడ్డ కాంగ్రెస్.. నేడు వేయించిన బీఆర్ఎస్
- ఐదెకరాలకే రైతుబంధు ఇవ్వాలని రేవంత్ సర్కార్ యోచన
- డిసెంబర్‌లో జమ చేయాల్సిన నిధుల విడుదలలో జాప్యం
- ఎన్నికల ప్రచారంలో సర్కారు తీరును ఎండగట్టిన కేసీఆర్
- ప్రజాక్షేత్రంలో నిలదీయడంతో దిగొచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం
- తాజాగా 2,423 కోట్లు విడుదల.. చెల్లింపులు ప్రారంభం

ఇదీ కేసీఆర్ ఎఫెక్ట్

హైదరాబాద్, మే 6(నమస్తే తెలంగాణ): 'ప్రభుత్వం మెడలు వంచైనా సరే రైతులకు రైతుబంధు ఇప్పిస్తా' అంటూ బీఆర్ఎస్ అధినేత కే చంద్రశేఖర్‌రావు చెప్పిన మాటలు వాస్తవమయ్యాయి. ఎప్పుడో డిసెంబర్, జనవరి నెలల్లో రైతుల ఖాతాల్లో జమ కావాల్సిన రైతుబంధు నిధులు, యాసంగి సీజన్ ముగుస్తున్నా › 5వ పేజీలో

## పంజాబ్‌లో బీజేపీకి రైతుల సెగ

- ఎన్నికల ప్రచారాన్ని అడ్డుకుంటున్న అన్నదాతలు
- డిమాండ్లపై ఎక్కడికక్కడ అభ్యర్థుల నిలదీత
- జోక్యం చేసుకోవాలని ఈసీకి బీజేపీ ఫిర్యాదు › 7



## గాంధీభవన్‌లో తన్నుకున్నరు

హైదరాబాద్ కాంగ్రెస్ సమావేశంలో రసాభాస › 6


NECC NATIONAL EGG CO-ORDINATION COMMITTEE | Vencobb CHICKEN | Suggested Today's Eggs & Broiler Chicken Hyderabad Zone Rates

| 12 Eggs Retail Rate | Ex Farm Live Bird kg | Dressed with Skin kg |
|---|---|---|
| ₹ 63 | 138 | 232 |
| | Retail Live Bird kg | Skin Less kg |
| | 160 | 264 |

Conditions Apply.

Issued in the interest of consumers


- కాంగ్రెస్ మంత్రి.. కరెన్సీ గుట్టలు!



*లోక్‌సభ ఎన్నికల వేళ జార్ఖండ్‌లో పెద్దమొత్తంలో నోట్ల కట్టలు బయటపడటం కలకలం రేపింది. రాష్ట్ర మంత్రి, కాంగ్రెస్ నేత ఆలంగీర్ వ్యక్తిగత కార్యదర్శి సంజీవ్‌లాల్ దగ్గర పనిచేస్తున్న వ్యక్తి నివాసంలో ఈడీ జరిపిన సోదాల్లో ఏకంగా 35 కోట్ల నగదు బయటపడింది. డబ్బుల కట్టలు గుట్టలుగా పడి ఉన్న వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది.* › 7

## రేవంత్ సర్కార్ కరెంటు కాపలా!

- కాంగ్రెస్ పాలనలో రాష్ట్రవ్యాప్తంగా విచిత్ర పరిస్థితులు
- సభలు, రోడ్‌షోల దగ్గర విద్యుత్తు సిబ్బంది మోహరింపు
- ఎన్నికల ర్యాలీల్లో పోలీసుశాఖకు దీటుగా విద్యుత్తు శాఖ గస్తీ
- ఇప్పటికే పలు సభల్లో పవర్‌కట్‌తో సర్కారుకు తలవంపులు
- ఎన్నికల వేళ రాజకీయంగా నష్టం జరుగుతుందని దడ
- రాష్ట్రంలో కోతలు లేవంటూనే విద్యుత్తుశాఖకు తాఖీదులు
- కరెంటు పోతే కొలువుకు ఎసరొస్తుందని సిబ్బంది ఆందోళన › 6



బడంగ్‌పేట్‌లో కేటీఆర్ రోడ్‌షో సందర్భంగా విధులు నిర్వర్తిస్తున్న విద్యుత్తు సిబ్బంది

## సీఎం కేజ్రీవాల్‌పై ఎన్ఐఏ కేసు!

- కేంద్రానికి ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ సిఫారసు
- 'ఆప్‌కు ఖలిస్థానీ నిధుల' ఆరోపణలపై విచారణ జరిపించాలని హోం శాఖకు లేఖ
- కేజ్రీకి మధ్యంతర బెయిల్‌ను సుప్రీంకోర్టు పరిగణనలోకి తీసుకొన్న వేళ పరిణామం
- ఇది మోదీ ప్రభుత్వ మరో కుట్ర.. ఆప్ ధ్వజం




న్యూఢిల్లీ, మే 6: మద్యం పాలసీ కేసులో ఇప్పటికే జైలులో ఉన్న ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌ను మరిన్ని కష్టాలు చుట్టుముట్టే అవకాశాలు కనిపిస్తున్నాయి. నిషేధిత ఉగ్రవాద సంస్థ 'సిక్స్ ఫర్ జస్టిస్(ఎస్ఎఫ్‌జే)' నుంచి నిధులు అందుకొన్నారన్న ఆరోపణలపై ఆయనపై నేషనల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ(ఎన్ఐఏ)తో దర్యాప్తు జరిపించాలని ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా కేంద్ర హోంశాఖకు సిఫారసు చేశారు. ఈ మేరకు గవర్నర్ ప్రధాన కార్యదర్శి కేంద్ర హోంమంత్రిత్వ శాఖ కార్యదర్శికి లేఖ రాసినట్టు రాజ్‌భవన్ వర్గాలు › 7వ పేజీలో

## కాళేశ్వరాన్ని విస్మరిస్తే కరువు కాటేసే!

- రాజకీయ క్రీడలో బలి పశువుగా తెలంగాణ రైతు
- 40 టీఎంసీలకు పైగా కడలి పాలు చేసిన సర్కారు
- 20 టీఎంసీలతోనే ఎస్సారెస్పీ కింద ధాన్య సిరులు
- పది టీఎంసీలతో నిండుకుండల్లా వేల చెరువులు
- మూణ్నెళ్ల ముందే హెచ్చరించిన 'నమస్తే తెలంగాణ'
- కేసీఆర్‌ను బదనాం చేయాలని కాంగ్రెస్ కుయుక్తి
- 20 లక్షల ఎకరాలకుపైగా ఎండిపోయిన పంటలు

### మేడిగడ్డకు నేడు జస్టిస్ చంద్రఘోష్

'కాళేశ్వరం'పై విచారణ ప్రారంభం › 10



## బడికి డుమ్మా కుదరదిక

- టీచర్లకు ఫేషియల్ రికగ్నిషన్ అటెండెన్స్
- కొత్త విద్యాసంవత్సరం నుంచి అమలు!
- యాప్‌లో టీచర్ల రిజిస్ట్రేషన్ ప్రారంభం

హైదరాబాద్, మే 6 (నమస్తే తెలంగాణ): బడులకు గైర్హాజరవుతున్న టీచర్లను గాడినపెట్టేందుకు పాఠశాల విద్యాశాఖ సరికొత్త అస్త్రాన్ని సంధిస్తున్నది. టీచర్లకు ఫేషియల్ రికగ్నిషన్ అటెండెన్స్ (ఎఫ్ఆర్ఎస్)ను అమలు చేయనున్నది. కొత్త విద్యాసంవత్సరం నుంచి ఈ హాజరువిధానాన్ని ప్రవేశపెట్టాలని నిర్ణయించింది. ఇందులోభాగంగా ఎఫ్ఆర్ఎస్ యాప్‌లో టీచర్ రిజిస్ట్రేషన్ ఆప్షన్ ఇచ్చారు. జూన్ 12న రాష్ట్రంలోని బడులు పునఃప్రారంభంకానున్నాయి. ఈ లోపు యాప్ ద్వారా రిజిస్ట్రేషన్‌ను ముగించి మొదటి › 8వ పేజీలో

## 51% ఫిట్‌మెంట్‌తో పీఆర్సీ ఇవ్వాలి

- సీపీఎస్ రద్దుచేసి ఓపీఎస్ అమలు చేయాలి
- పీఆర్సీ కమిటీకి టీఎస్జీవో నేతల వినతి › 8